
పెన్ పవర్
రాయలసీమ
తిరుపతి । చిత్తూరు । అన్నమయ్య । వై.ఎస్.ఆర్ కడప । నంద్యాల । కర్నూలు । అనంతపురం

# మృతుడి కుటుంబానికి రూ.25లక్షలు పరిహారం ఇవ్వాలి.

**పెన్ పవర్ – శ్రీకాళహస్తి:జూలై 20:**పుష్పిత్ స్టీల్ కర్మాగారంలో శుక్రవారం ప్రమాదవశాత్తు మృతి చెందిన జార?ండ్ రాష్ట్రానికి చెందిన బిక్రమ్(21) కుటుంబానికి రూ.25 లక్షలు పరిహారం అందించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య, కార్యదర్శి పెనగడం గురవయ్య శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పుష్పిత్ స్టీల్ కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికులకు సరైన రక్షణ పరికరాలు లేకపోవడంతోనే తరచూ కార్మికులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమను దోచుకుంటున్న యాజమాన్యం వారి భద్రత, రక్షణ విషయంలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సమంజసం కాదన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి పుష్పిత్ పరిశ్రమకు నోటీసులు పంపి కార్మికుల భద్రతకు పెద్దపీట వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# జగన్ స్వార్థం కోసమే శవరాజకీయాలు,,

జగన్ పాలనలో జరిగిన హత్యలు దాడులపై జగన్ సమాధానం చెప్పాలి...
ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.




**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి.జూలై 20**:జగన్ స్వార్థ ప్రయోజనాల కోసమే శవరాజకీయాలు చేస్తున్నారని వినుకొండలో జరిగిన హత్యకు తెలుగుదేశం పార్టీకి ఎలాంటి సంబంధం లేదని జగన్ అబద్ధాలు చెబుతున్నాడని తెలుగుదేశం పార్టీ పై విష ప్రచారం చేస్తున్నాడని శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శనివారం ఓ ప్రకటన విడుదల చేసి అన్నారు. బాబాయ్ హత్య పై, రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలనలో జరిగిన హత్యలు హత్యాచారాలు దాడులు పై రాష్ట్ర ప్రజలకు జగన్ సమాధానం చెప్పిన తర్వాత ఢిల్లీలో ధర్నా చేసుకోవచ్చని ఆయన చెప్పారు. జగన్ పాలనలో హత్యలు దాడులు విపరీతంగా జరిగాయని దానిపై జగన్ నోరు ఎందుకు మెదప లేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో విధ్వంసం చేసి ప్రజల చేతుల్లో ఓడిపోయిన జగన్ కు సిగ్గు లేకుండా తెలుగుదేశంపై చంద్రబాబుపై విమర్శించటం దెయ్యాలు వేదాలు వర్ణించినట్లు ఉందని ఆయన ఎద్దేవా చేసారు. వినుకొండలో జరిగిన హత్యకు తెలుగుదేశం కి ఎలాంటి సంబంధం లేదని రౌడీ షీటర్ చనిపోతే జగన్ శవరాజకీయాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు జగన్ హయాంలో దళితుడైన డ్రైవర్ సుబ్రమణ్యమును వైసిపి ఎమ్మెల్సీ అనంత బాబు అతి కిరాతకంగా హత్య చేసి డోర్ డెలివరీ చేసినప్పుడు, మాస్కు అడిగినందుకు డాక్టర్ సుధాకర్ను పిచ్చివాడిని చేసి చంపినప్పుడు జగన్ ఎందుకు పరామర్శించలేదని, వాళ్ళు దళితులు కనుక జగన్ నోరు మెదపలేదని ఆయన విమర్శించారు, వినుకొండలో జరిగిన హత్య లో ఇద్దరూ వైసీపీకి చెందినవారేనని ఆయన తెలిపారు ఈ హత్య చేసిన వారిపై పోలీసులు దర్యాప్ చేసి కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు చంద్రబాబుపై జగన్ విష ప్రచారం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు, తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చి నెల రోజుల్లోనే రాజధాని పనులు పరుగులు తీస్తున్నాయని ఆయన తెలిపారు.

# టీడీపీ దౌర్జన్యకాండ బాధిత వైసీపీ కార్యకర్తలకు చెక్కులు పంపిణీ

## మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ అందజేత



**పలమనేరు జూలై 20,(పెన్ పవర్):**2024 ఎన్నికల ఫలితాల అనంతరం తేదేపా వర్గీయుల దాడికి గురైన బైరెడ్డిపల్లి మండలం వెంగంవారిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ మద్దతుదారులు రవి,రాజేశ్వరి, భాస్కర్, మురుగేష్ లకు శనివారం మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ తన క్యాంపు కార్యాలయం తోటకనుమ నందు ఒక్కక్కరికి 50 వేలు విలువ గల చెక్కులు అందజేసారు.

తమకు అన్ని రకాలుగా కష్ట,సుఖాలలో తోడు ఉంటున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి,స్థానిక నాయకులు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడకి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పలమనేరు నియోజకవర్గ ప్రజలకు ఏకష్టం వచ్చినా ఎల్లవేళలా తాను అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తానని మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ ప్రజలకు,పార్టీ మద్దతుదారులకు తెలిపారు.

# చెరువు కాలువను కబ్జాదారుడి నుండీ కాపాడండి





**పలమనేరు జూలై 20,( పెన్ పవర్):**రైతుల పొలాలకు అత్యంత మేలు చేకూర్చే చెరువు కాలువను ఓకబ్జాదారుడి నుండీ కాపాడాలని నియోజకవర్గ పరిధి పెద్దపంజాని మండల రెవెన్యూ అధికారులను బొమ్మరాజుపల్లె పంచాయతీ కుంట్లకింద పల్లె (గాంధీనగర్) గ్రామస్తులు వరలక్ష్మి, శివ చంద్ర ప్రకాష్, కుమారమ్మ,గిరిజమ్మ,గాయత్రీ,శ్రీనివాసులు,తిమ్మయ్య, కొల్లా ఝాన్సీ లు శనివారం కోరారు. భాదితుల కథనం మేరకు వివరాలు.. గ్రామ సర్వే నెంబర్ 257 నందు మల్లె శాంతమ్మ (భర్త రెడ్డప్ప) కు చెందిన 2ఎకరాల 50 సెంట్ల అసైన్డ్ భూమికి ఆనుకొని ఉన్న చెరువు కాలువను దాదాపు ఆక్రమించి తన భూమిలోకి కలుపు కున్నారు.అలాగే కొంత ప్రభుత్వ భూమిని కూడా కబ్జా చేశాడని,ఇదే విషయాన్ని శాంతమ్మ భర్త రెడ్డప్ప దృష్టికి తీసుకొని వెళ్లి ప్రశ్నించినా ఏమాత్రం పట్టించుకోకుండా ఉన్నారని, రెండో సారి కోరగా తమపట్ల అసహనం వ్యక్తం చేస్తూ,ఆ కబ్జాదారుడు మీదిక్కున్న చోటికి వెళ్లి చెప్పుకోమని చెప్పి తమపై దాడికి ప్రయత్నం చేస్తున్నాడని భాదితులు వాపోయారు.

అంతే కాకుండా ఆభూమిని చదును చేసేందుకు ప్రక్కనే ఉన్న చెరువులో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీ యంత్రాల సాయంతో మట్టిని తెచ్చి భర్తీ చేశారని,అధికారుల అనుమతి తనకేమీ అవసరం లేదని చెప్పినట్లు బాధితులు ఆరోపించారు.కావున సంబంధిత రెవెన్యూ అధికారులు చొరవ తీసుకొని చెరువు కాలువను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాధితులు కోరుతున్నారు.లేని పక్షంలో జిల్లా అధికారుల దృష్టికి సైతం తీసుకుని పోతామని భాదితులు హెచ్చరించారు.



# కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ధి వినాయక స్వామికి కూరగాయలు

**పలమనేరు జూలై 20,( పెన్ పవర్):**కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ధి వినాయక స్వామికి పలమనేరు నుండీ కూరగాయలను అందించారు. శనివారం శ్రీస్వామి వారి ప్రధాన దేవాలయం మరియు అనుబంధ దేవాలయమైన శ్రీ మకగదాంబిక సమేత శ్రీమణికంతేశ్వర స్వామి ఆలయం నందు ఆదివారం ఆషాడ పౌర్ణమి సందర్భంగా శాకాంబరి అలంకరణ నిర్వహించడం జరుగుతుంది. కావున అలంకరణకు అవసరమైన కూరగాయలను దాతలచే స్వీకరించడం జరిగింది.ఇందులో సుమారు 15 టన్నుల కూరగాయలను దాతలు పలమనేరుకు చెందిన రవీంద్రారెడ్డి, మోహన్ రెడ్డి, సత్యనారాయణ శెట్టి,బాబురెడ్డి,శ్రీవారి సేవకుల బృందం, అలంకరణ నిమిత్తం కూరగాయలను దేవాలయానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపర్డెంట్ వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు నిత్యం మినరల్ నీటిని అందిస్తా!

**– టీడీపీనేత, జలదాత జయసింహ**

**పలమనేరు జూలై 20,(పెన్ పవర్):**పాఠశాల విద్యార్థులకు నిత్యం మినరల్ నీటిని అందిస్తానని పలమనేరు నియోజకవర్గ పరిధి గంగవరం మండలం గుండుగల్లు పంచాయతీ టీడీపీనేత మరియు జలదాత జయసింహ స్పష్టం చేశారు.ఈమేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామములోని ప్రభుత్వ పాఠశాల నందు సుమారు 200 మంది విద్యార్థులకు ప్రతిరోజూ మధ్యాహ్నం త్రాగటానికి మినరల్ వాటర్ క్యాన్లు రోజుకు 15క్యాన్ల చొప్పున ఇకపై పాఠశాల విద్యార్థులకు ఇవ్వాలని సంకల్పించి , అందులో భాగంగా శనివారం నుండి ప్రక్రియ ను ప్రారంభించామని ఆయన తెలిపారు.

ఆయన తీసుకొన్న ఈ నిర్ణయాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు ప్రశంసించారు.

